సెల్.. హెల్.. కిల్..!

మాట్లాడుతున్న భారతీరాణి

ఖమ్మం వ్యవసాయం, ఏప్రిల్ 13: సెల్ ఫోన్‌ను అతిగా వాడితే, దానికి బానిసగా మారితే, అది చూపినట్టుగా-చెప్పినట్టుగా చేస్తే.. ఏమవుతుందో తెలుసా..? శారీరకొంగా-మానసికంగా నరక యాతన(హెల్) పెడుతుంది. అంతిమంగా 'అంతం'(కిల్) చూస్తుంది. అభం శుభం తెలియని పిల్లలు అనేకమంది సెల్ ఫోన్లకు బానిసగా మారుతున్న పరిస్థితిని అడ్డుకోకపోతే ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు 'స్కోప్ ఆర్డీ' అనే సంస్థ నడుం బిగించింది. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో కార్యాచరణకు దిగింది. ఇందులో భాగంగా, 'స్టాప్ చైల్డ్ ఎక్స్‌ప్లాయిటేషన్' పేరుతో బాలబాలికలకు ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని ఖమ్మంలోని టీటీడీసీ భవనంలో శనివారం నిర్వహించింది. స్కోప్ ఆర్డీ డైరెక్టర్ ఎంఎల్.ప్రసాద్ మాట్లాడుతూ.. బాలబాలికలు తెలిసీతెలియక సెల్ ఫోన్‌ను విస్తృతంగా వినియోగిస్తున్న కారణంగా శారీరక-మానసిక ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా పిల్లల విక్రయాలు (అక్రమ రవాణా) సాగుతున్నాయని, ఇది అతి పెద్ద వ్యాపారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లితండ్రులు జాగ్రత్తగా ఉండకపోతే పిల్లలకు ముప్పు ఉంటుందని హెచ్చరించారు. బాలబాలికలు తమకు విపత్కర పరిస్థితి ఎదురైతే 1930 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పవచ్చని అన్నారు. పిల్లల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ భారతీరాణి మాట్లాడుతూ.. పిల్లలు సెల్ ఫోన్ మోజులో పడి, సామాజిక మాధ్యమాల్లో అతిగా ఉంటూ, ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఉంటే మానసిక-శారీరక సమస్యలు ఎదురవుతాయని చెప్పారు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అఖిల్, హెచ్‌టీయూ నర్సింహారావు, కోఆర్డినేటర్ సుజాతపాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజుకు సన్మానం

వద్దిరాజును సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, ఏప్రిల్ 13: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ నాయకులు, ము న్నూరు కాపు సంఘం నాయకులు ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి శుక్రవారం రాత్రి సన్మానించారు. మండలంలోని వీఎం బంజరలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సన్మానించారు. ఎంపీపీ లక్కినేని అలైఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, లక్కినేని వినీల్, నరుకుళ్ల కస్తూరి, మందడపు అశోక్‌కుమార్, మున్నూరు కాపు సంఘం నాయకులు టీవీ రామారావు, వెంకటేశ్వరరావు, నున్నా నాగరాజు పాల్గొన్నారు.

ఎస్ఏ-2 తెలుగు, హిందీకి నూతన ప్రశ్నాపత్రాలు

ఖమ్మం ఎడ్యుకేషన్/కొణిజర్ల, ఏప్రిల్ 13: సమ్మేటివ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు సోమవారం నుంచి జరగనున్నాయి. తెలుగు, హిందీ సబ్జెక్టులకు కొత్త ప్రశ్నాపత్రాలతో నిర్వహించనున్నట్లు డీఈఓ సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలకు ఇప్పటికే పంపిన పాత ప్రశ్నాపత్రాలను ఉపయోగించవద్దని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ముందుగానే పరీక్షలు నిర్వహించిన కొణిజర్లలోని మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆ పాఠశాలకు కొత్త ప్రశ్నాపత్రాలను పంపనున్నట్లు పేర్కొన్నారు.

జేవీఆర్ ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జేవీఆర్ ఓసీ ఆపరేషన్ మేనేజర్ దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

సత్తుపల్లి, ఏప్రిల్ 13: జేవీఆర్ ఓసీలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఉద్యోగులు శనివారం ఓసీ ఆపరేషన్స్ మేనేజర్ దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యెర్ర బట్టి విక్రమార్క, క్రాంతి కుమార్, యర్ర భాస్కర నాగప్రకాష్, రామారావు, చెన్నకేశవ, కోటి, ఐవీ.రెడ్డి, అశోక్, నాగేందర్, అప్సర్‌పాషా, సురేష్, నాగార్జున, లింగమూర్తి, సత్యనారాయణ, కిషన్, భద్రు, ఆవుల శ్రీను, జేవీఆర్ ఓసీ ఉద్యోగులు ఉన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

బోనకల్లు, ఏప్రిల్ 13: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగుదామని యూటీఎఫ్ నాయకుడు వల్లంకొండ రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం బోనకల్లులో ఐక్య రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. సంఘ పతాకాన్ని జిల్లా కమిటీ సభ్యుడు పద్దాబాబు ఎగుర వేశారు. రాంబాబు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బీ ప్రీతం, గుగులోత్ రామకృష్ణ, కే రమేష్, పీ గోపాలరావు, కే సౌభాగ్యలక్ష్మి, టీ లక్ష్మీరాణి, డీ అనిత, వీ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, SRIPATHI PANDITHARAJULA RITHIN KOUSHIK CHANGED MY NAME AS SRIPATHI PANDITARADHYULA RITHIN KOUSHIK, S/o. SRIPATHI PANDITARADHYULA SAMBASIVUDU, R/o. H.NO. 9-34/1, PRASANTHI NAGAR LAXMIDEVI PALLI, KOTHAGUDEM - 507101, BK.DIST.

PASSPORT LOST

I, GULAM SAMDANI, S/o. GULAM MOHIUDDIN, R/o. H.No. 8-9-1N0001, INSIDE FORT, KHAMMAM URBAN, Khammam CITY & Khammam Dist that while shifting my home in Khilla Bazar from rented house to own house lost my Passport (No: E3410589) Those who found it please inform to below numbers
Cell : 9293712198

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

> 'జనతా గ్యారేజ్' సినిమాలాగా.. ఈ 'మెకానిక్స్ గ్యారేజ్' ఏమిటని అనుకుంటున్నారా..!
>
> అది సినిమా.. ఇది జీవితం..! అది కల్పితం.. ఇది వాస్తవం..!!
>
> 'ఇచ్చట అన్నీ రిపేర్లు చేయబడును' అనేది ఆ సినిమా 'గ్యారేజ్'కు క్యాప్షన్.. 'మాకు మేమే.. ఒకరికొకరం..' అనేది ఈ మెకానిక్స్ 'గ్యారేజ్'కు క్యాప్షన్..!!!

ఖమ్మం వ్యవసాయం, ఏప్రిల్ 13: మెషిన్‌కు, మనిషికి చక్కటి పోలిక ఉంది. మెషిన్‌లోని ప్రధాన భాగాలన్నీ ఒకదానికొకటి అనుసంధానమై ఉంటాయి. వాటిలో ఏ ఒక్కటి మరమ్మతుకు వచ్చినా.. మెషిన్ మొత్తం మొరాయించవచ్చు, మొత్తానికే ఆగిపోనూవచ్చు. అందుకే, అన్ని ప్రధాన భాగాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలి. మనందరికీ తెలిసిన పరిభాషలో దీనినే 'ఐక్యత'గా పిలుస్తాం. ''ఈ విషయం మా మెకానిక్స్‌కు బాగా తెలుసు. ఎందుకంటే, మావన్నీ 'రెక్కాడితేగాని డొక్కాడని' పేద కుటుంబాలు. ఏదేని పెద్ద కష్టమొస్తే తట్టుకోలేం. మా కుటుంబమనే 'బండి' ట్రబుల్ ఇస్తే.. మాకు మేమే 'రిపేర్' చేసుకుంటాం. మాది 'మెకానిక్స్ గ్యారేజ్'..! మా మెకానిక్స్‌కు కష్టాల్లో తోడుగా ఉంటుంది. కన్నీళ్లు తుడుస్తుంది..'' అన్నారు, ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగాల కొండల్‌రావు. ఇప్పుడు ఇదంతా చెప్పడానికి ఓ సందర్భం ఉంది. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన యువ మెకానిక్ బత్తిని నిఖిల్‌ది నిరుపేద కుటుంబం. మెకానిక్‌గా తనకొచ్చే అరకొర సంపాదనతోనే ఇంటికి ఆసరాగా ఉంటున్న అతడు కొద్ది రోజుల క్రితం మృతిచెందాడు. ఆ బాధలో ఉన్న అతడి తల్లిదండ్రులు బత్తిని రమేష్-సుకన్యను ఆర్థిక ఇబ్బందులూ చుట్టుముట్టాయి. ఈ విషయం తెలుసుకున్న అసోసియేషన్ అధ్యక్షుడు వంగాల కొండల్‌రావు ఆలోచించారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యతగా భావించారు. అసోసియేషన్ సభ్యులతో చర్చించారు. అందరూ కలిసి, చేతనైనంత మొత్తం అందించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అలా రూ. 80,600 పోగయింది. అసోసియేషన్ సభ్యులు ఈ మొత్తాన్ని నిఖిల్ కుటుంబానికి కొండల్‌రావు ఆధ్వర్యంలో శనివారం అందించారు. అసోసియేషన్ సభ్యులకు ఇలా ఇప్పటివరకూ దాదాపుగా రూ.20 లక్షలు అందించినట్లు కొండల్‌రావు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మురళి, రమేష్, శ్రీను, నాగేశ్వరరావు, బ్రహ్మం, రవి, అనిల్, సుభాని, శివరామకృష్ణ, హరీష్, శేషు, చారి, జగదీష్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిఖిల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కొండల్‌రావు, నాయకులు

బ్రహ్మోత్సవాల్లో నామా పూజలు

భక్తులతో మాట్లాడుతున్న నామా

ఖమ్మం, ఏప్రిల్ 13: నగరంలోని ఖానాపురం యూపీహెచ్ కాలనీలోగల అభయ వేంకటేశ్వరస్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు శనివారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో నామా మాట్లాడుతూ.. మనందరికీ ఆశీస్సులు అందించాలని స్వామి వారిని వేడుకున్నట్లు చెప్పారు. మేయర్ నీరజ, పార్టీ నాయకులు కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, దేవాలయ పాలకమండలి చైర్మన్ బొల్లి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీలో ప్రవేశానికి గడువు పొడిగింపు

రఘునాథపాలెం, ఏప్రిల్ 13: మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి పరీక్ష దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించింది. రఘునాథపాలెంలోని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేంసాని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. 2024 మార్చిలో ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ముగిసిన టెన్త్ మూల్యాంకనం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13: నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల కేంద్రంగా ఈ నెల 3న ప్రారంభమైన పదోతరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం శనివారంతో ముగిసింది. ఇక్కడకు 2.10లక్షల సమాధాన పత్రాలు వచ్చాయి. వీటిని సుమారు 900 మందికి పైగా ఉపాధ్యాయులు మూల్యాంకనం చేశారు.

బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలి

వేంసూరు మండల సన్నాహక సమావేశంలో ఎంపీలు నామా, వద్దిరాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర

మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

వేంసూరు, ఏప్రిల్ 13: ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శనివారం వేంసూరు మండల కేంద్రంలో గొర్ల రామమోహన్‌రెడ్డి ఇంటి వద్ద జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయలేని ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తూ ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో అద్భుతంగా అభివృద్ధి చేసిందని, చరిత్రలో పదేళ్ల సమయంలో ఇంత అద్భుతంగా అభివృద్ధి చేసిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలను నమ్మి మోసపోయామని వంద రోజుల్లోనే ప్రజలకు అర్థమైందన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. 14 ఏళ్లు పోరాటం చేసి తెలంగాణ సాధించి అద్భుతంగా అభివృద్ధి చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ స్థానం అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు పాలా వెంకటరెడ్డి, కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, పుచ్చకాయల శంకర్‌రెడ్డి, దొడ్డ చెన్నకేశవరెడ్డి, దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, మారోజు సురేష్, కుక్కపల్లి సుధాకర్, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలేరు ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, ఏప్రిల్ 13: పాలేరు ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో మండలాల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అవినీతి పాల్పడిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రతి నెలా నాలుగురోజుల పాటు వారానికి ఒక మండలంలో రోజంతా ఉండి సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రతి మండలానికి ఒక నిర్వహణ కొత్త మందితో కమిటీ వేసి వారి ద్వారా పార్టీ కార్యకళాపాలు నడిపించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయకులు భాస్కర్, జగదీష్, మల్లారెడ్డి, సుబ్బారావు, వెంకటరెడ్డి, రవికుమార్, సుధకార్‌రెడ్డి, గోపాల్‌రావు, వాసు, గురవయ్య, నరేశ్ రెడ్డి, అరవింద్ రెడ్డి, బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్, సీతారాములు, గోవింద్, జానికిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 13: పట్టణంలోని జవహర్‌నగర్‌లోగల శ్రీకృష్ణ మందిరంలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ఠకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సండ్రను సత్కరించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ అద్దంకి అనిల్, నిర్వాహకులు మాధురి మధు, గుంజి వెంకటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన సదస్సు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13: మండలంలోని జల్లేపల్లిలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13: నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రెండో వార్షికోత్సవం శనివారం జరిగింది. ముఖ్య అతిథి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. జ్యోతి ప్రజ్వలనతో వేడుకను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులంతా తమ భవితకు పాఠశాల స్థాయిలోనే చక్కటి బాటలు వేసుకోవాలన్నారు. స్కూల్ డైరెక్టర్స్ కడారి రవీందర్‌రెడ్డి, వినితారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మువ్వా శ్రీనివాసరావు, కె.శశిధర్‌రెడ్డి, పి.అశోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

'నలంద'ను సందర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం నగరంలోని నాల్గో డివిజన్‌లోగల నలంద హైస్కూల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో కలిసి అల్పాహారం స్వీకరించారు. విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకుని, మెమెంటోలు ఇచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ సూరిబాబు, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, కె.శశిధర్‌రెడ్డి, పి.శ్రీకాంత్, పి.అశోక్‌రెడ్డి, రమణ, జాహేద్‌అలీ, ప్రకాశ్ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13: నగరంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో యుకేజీ నుంచి 5వ తరగతి వరకు పూర్తి చేసుకున్న విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే జరిగింది. డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య.. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులకు పట్టాలను అందించారు. డైరెక్టర్ సాయిగీతిక, ఏజీఎం చేతన్‌మాధుర్, కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ శర్మ, రాజ్‌కుమార్ జోషి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సర్వజ్ఞలో..

ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే జరిగింది. విద్యార్థులకు పట్టాలను ముఖ్య అతిథి డాక్టర్ స్వర్ణకుమారి అందించారు. పాఠశాల చైర్మన్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, డైరెక్టర్ కొలిపార నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాజమాన్యం, అధ్యాపకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13: నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 19న 'బీపీఎల్-24' పేరుతో నేషనల్ లెవల్ టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ జరగనుంది. ఈ కార్యక్రమ పోస్టర్‌ను చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్ శనివారం కళాశాలలో ఆవిష్కరించారు. కన్వీనర్ రంజిత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్స్‌లో 'న్యూఇరా' సత్తా

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 13: నేషనల్ సైన్స్ ఒలంపియాడ్(ఎన్ఎస్ఓ), ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(ఐఎన్‌టీఎస్ఓ) నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో నగరంలోని న్యూఇరా పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని డైరెక్టర్ పి.భూమేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బంగారు పతకాలను జైవిన్, అభిజ్ఞ, మనోజ్ సాధించారని తెలిపారు. వీరిని చైర్మన్ ఐవీ.రమణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

వాషింగ్ మెషీన్‌లా మారిన బీజేపీ

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

సమావేశంలో మాట్లాడుతున్న బీవీ రాఘవులు

ఖమ్మం కమాన్‌బజార్, ఏప్రిల్ 13 : బీజేపీ ఒక వాషింగ్ మెషీన్ మాదిరిగా మారిందని, ఎక్కడ మురికి గుడ్డలు ఉంటే వాటిని తీసుకొచ్చి పార్టీలో చేర్చుకుంటున్నదని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆరోపించారు. సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఖమ్మం నగరంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాఘవులు మాట్లాడుతూ దేశంలో బీజేపీకి ప్రమాదకరంగా ఉన్నారంటే ఈడీ, సీబీఐ చేత దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ శ్రీనివాసులురెడ్డిని టీడీపీలో చేర్చుకొని ఎన్డీఏ తరపున సీటు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలు రక్షించుకోవాలని, ప్రజలు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని రాఘవులు పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్రంలో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవకూడదనే లక్ష్యంతో తమ పార్టీ ముందుకెళ్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని లౌకిక పార్టీగా తాము గుర్తిస్తున్నామని, తెలంగాణలో వారితో కలిసి సాగే అంశాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎర్రుపాలెం, ఏప్రిల్ 13: మండలంలోని ఎర్రుపాలెం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఎర్రుపాలెం, వెంకటాపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ ఏఈ జీ.అనూష తెలిపారు.

మంత్రి పొంగులేటి వాహనం తనిఖీ

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13: ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని సుబ్లేడు క్రాస్ రోడ్ చెక్‌పోస్ట్ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వాహనాన్ని శనివారం పోలీసులు తనిఖీ చేశారు. హైదరాబాద్ నుంచి తిరుమలాయపాలెం మండలంలోని హైదర్‌సాయిపేట పర్యటనకు వెళ్తున్న మంత్రి వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించారు.

యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు

వేంసూరు, ఏప్రిల్ 13: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వార్షికోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించారు. సంఘ పతాకాన్ని హెచ్‌ఎం సీహెచ్.సుధాకర్‌రెడ్డి ఆవిష్కరించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

పెనుబల్లి, ఏప్రిల్ 13: అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని పెరికకుంట పాఠశాలలో శనివారం విద్యార్థులకు వేసవిలో సంభవిస్తున్న అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో భరత్‌కుమార్, లక్ష్మి, మాజీ సర్పంచ్ చోడే రాంబాబు, పబ్బం శ్రీను, ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటింగ్ సరళి పెంచేందుకు ఇంటింటి సర్వే

సత్తుపల్లి, ఏప్రిల్ 13: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పెంచేందుకు రెవెన్యూ ఉద్యోగులు కల్లూరు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలకు చెందిన 4వేల మంది ఓటర్ల ఇళ్లకు సర్వే చేపడుతున్నారు. తహసీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ వారం రోజుల పాటు సాగే నాలుగు బృందాలు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తారని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, రికార్డ్ అసిస్టెంట్లు, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలి

సత్తుపల్లి, ఏప్రిల్ 13: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని టీఎన్‌జీవో జిల్లా పూర్వ అధ్యక్షుడు కూరపాటి రంగరాజు అన్నారు. తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఝాన్సీ రాణి అధ్యక్షతన అభివృద్ధిపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసే విషయంలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చింతకాని, ఏప్రిల్ 13: మండలంలోని చిన్నమండవ వద్ద మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై షేక్ నాగుల్‌మీరా తెలిపిన వివరాల ప్రకారం.. ఎటువంటి కూపన్లు లేకుండా ఇసుకను ఖమ్మం తరలిస్తుండగా నామవరం అడ్డరోడ్డు వద్ద పట్టుకున్నామని, ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్‌పై, యజమానిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

చింతకాని, ఏప్రిల్ 13 : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నాగులవంచ ఉన్నత పాఠశాలలో మధుకర్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ పొందిన వారికి చెల్లించవలసిన ప్రయోజనాలను సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో శ్యాంసన్, నాయకులు పాల్గొన్నారు.

హైదర్‌సాయిపేటలో విగ్రహ ప్రతిష్ఠ

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13: మండలంలోని హైదర్‌సాయిపేట గ్రామంలో శనివారం శ్రీలింగబస్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ప్రతిష్ఠా మహోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై పూజలు చేశారు. అనంతరం బానోత్ చీమ్లా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, చావా శివరామకృష్ణ, రామసహాయం నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మినప పంటకు నిప్పు..

కారేపల్లి, ఏప్రిల్ 13: సాగులో ఉన్న మినపపంటకు నిప్పు పెట్టిన వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు చాందావత్ లక్ష్మణ్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం బాధితుడు మాట్లాడుతూ.. మండల పరిధిలోని సూర్యతండాలో తాను సాగు చేస్తున్న భూమిలో జొన్న, పెసర, మినప సాగు చేశానన్నారు. ఈనెల 12న మినప పంటకు నిప్పు పెట్టడంతో సుమారు రూ.60వేల విలువ చేసే పంట కాలిపోయిందన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గుగులోత్ రమేశ్ అనే వ్యక్తిపై ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

భార్యపై రోకలిబండతో దాడి

చింతకాని, ఏప్రిల్ 13: కట్టుకున్న భార్యను అనుమానంతో రోకలిబండతో మోదిన ఘటన మండలంలోని బస్వాపురం గ్రా మంలో శనివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రసపుత్ర ముత్తారావు తన భార్య లలిత పై కొంతకాలంగా అనుమానంతో వేధిస్తుండడంతో భార్యభర్తల మధ్య మనస్పర్థలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తెల్లవారుజామున నిద్రిస్తున్న భార్య లలితపై భర్త రోకలిబండతో మోదడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అపస్మారక స్థితికి చేరుకున్నది. స్థానికులు ఆమెను ఖమ్మంలో ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ప్రస్తుతం లలిత ఆరోగ్యం నిలకడగా ఉన్నదని వైద్యులు తెలిపారు. పోలీసులు నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఘటనా స్థలాన్ని వైరా సీఐ నునావత్ సాగర్, ఎస్సై నాగుల్‌మీరా సందర్శించారు. లలిత సోదరుడు నాగేంద్రప్రసాద్ ఫిర్యాదు మేరకు ముత్తారావుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కొమ్మినేని కుటుంబానికి పరామర్శ

సత్తుపల్లి, ఏప్రిల్ 13: కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొమ్మినేని లక్ష్మీనారాయణ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం లక్ష్మీనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు.